సేవతో సంతృప్తి: ఎమ్మెల్సీ



నవ తెలంగాణ కొండపాక

సేవతో సంతృప్తి లభిస్తుందని, సమాజంలో గౌరవం దక్కుతుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో నిర్వహిస్తున్న సిద్దిపేట డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. 4, 7 యూనిట్ల ప్రత్యేక శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించారు. చరిత్రలో ఉన్నత స్థాయికి ఎదిగిన మహనీయులచరిత్రను అధ్యయనం చేసి.. ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. అవిశ్రాంతంగా శ్రమిస్తే అసాధ్యమేమీ లేదన్నారు. మర్పడగ క్షేత్ర నిర్వాహకులు డాక్టర్ చెప్పెల హరినాథశర్మ మాట్లాడుతూ సామాజిక సేవ నిత్య జీవితంలో భాగం కావాలన్నారు.ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పల్లవి,రాణి, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై టైరు బ్లాస్ట్



నవతెలంగాణ-పటాన్‌చెరు

జాతీయ రహదారి పై వెళ్తున్న కారు టైరు ఒక్కసారిగా బ్లాస్ట్ కావడంతో డివైడర్‌ను ఢీకొట్టింది. అందులో ప్రయాణిస్తున్న దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన పటాన్చెరు పారిశ్రామికవాడలో గురువారం మధ్యాహ్నం జరిగింది. ప్రత్యక్ష సాక్షులు, 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. రామ చంద్రపురం బిహెచ్ఇఎల్ పరిశ్రమలో ఉద్యోగం చేస్తున్న ప్రభాకర్, విజయలక్ష్మి దంపతులు గురువారం మధ్యాహ్నం మూడున్నర గంటల ప్రాంతంలో బిహెచ్ఎల్ నుంచి సంగారెడ్డి వైపు వెళుతున్నారు. ఈ క్రమంలో మండలంలోని రుద్రారం గ్రామంలో జాతీయ రహదారి పై ఒక్కసారిగా కారు టైరు బ్లాస్ట్ అయి.. డివైడర్‌ను ఢీ కొట్టింది. దీంతో కారు ఇంజన్‌లో స్వల్ప మంటలు చెలరేగాయి. ప్రభాకర్, విజయలక్ష్మీలకు గాయాలు కావడంతో 108 వాహనంలో బీహెచ్ఈఎల్‌లోని ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.

పింఛన్ ఇప్పించండి సారూ..



నవ తెలంగాణ- నిజాంపేట

పోలియోతో రెండు కాళ్లు చచ్చుపడిపోయాయి.. పింఛన్ ఇప్పించి ఆదుకోవాలని మండల కేంద్రమైన నిజాంపేటకు చెందిన మలగారి తిరుపతి కోరుతున్నారు. వివరాల్లోకి వెళ్తే... నిజాంపేటకు చెందిన మలగారి తిరుపతికి 27 సంవత్సరాల వయసు. అతని చిన్నతనంలో నడిచేవాడు. తల్లిదండ్రులు అతనికి పెళ్లి చేశారు. అతనికి భార్య, కూతురు, కొడుకు ఉన్నారు. బాబు, పాపా పుట్టిన తర్వాత కొన్ని రోజులకు పోలియోతో అతని రెండు కాళ్లు పడిపోయాయి. దీంతో నడవలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. కట్టె సహాయంతో కూడా నడిచే పరిస్థితి లేదు. ఐదు నెలల బాబులా పాకుతూ వెళ్తున్నాడు. పిల్లలు, భార్యను పోషించుకోవాలంటే అతనికి ఇబ్బందిగా ఉంది. పింఛన్ కోసం దరఖాస్తు చేస్తే కంప్యూటర్లు తీసుకుంటలేదని అధికారులు చెపుతున్నారని తిరుపతి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోతోందని వాపోతున్నాడు. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని తనకు పింఛన్ వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకొని పేదవాడిని ఆదుకోవాలని కోరుతున్నాడు.

ఎమ్మెల్యే రఘునందన్ దుబ్బాకకు పట్టిన దరిద్రం



నవ తెలంగాణ-దుబ్బాక

ఎమ్మెల్యే రఘునందన్‌రావు దుబ్బాకకు పట్టిన దరిద్రమని బీజేపీ దళిత మోర్చా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతురు నర్సింలు అన్నారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు నియోజకవర్గం అభివృద్ధికి పని చేయడం లేదని, కమీషన్ల కోసమే పనిచేస్తున్నారని ఆరోపించారు. గురువారం ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీజేపీ నుంచి ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కూతురు నర్సింహులు మాట్లాడుతూ రఘునందన్‌రావు బీజేపీ కార్యకర్తలను పట్టించుకోవడం లేదన్నారు. దళితులను మరీ చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు. 2016లోనే అక్బర్‌పేట భూంపల్లి మండల ఏర్పాటుకై దివంగత ఎమ్మెల్యే రామలింగారెడ్డి ప్రతిపాదన చేశారని, 2020లో గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్ తానే చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. సీఎం కేసీఆర్, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో దుబ్బాకలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య,బిఆర్ఎస్ అక్బర్ పేట భూంపల్లి మండలాధ్యక్షుడు జీడిపల్లి రవి,పలువురున్నారు.


మూడోసారీ సీఎం గజ్వేల్ నుంచి పోటీ

- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెండ మధు

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి కేవలం కేసిఆర్‌తో మాత్రమే సాధ్యమని, మూడోసారీ గజ్వేల్ నుంచి పోటీ చేస్తారని గజ్వేల్ మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెండ మధు అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలోని 25 గ్రామాలకు రూ.3 లక్షల చొప్పున నిధులను మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ఎవరూ వూహించని అభివృద్ధి జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించే కొండపోచమ్మ, మల్లన్నసాగర్ ప్రాజెక్టుల నిర్మాణం, ఎన్నో ఏళ్ల కల గజ్వేల్ కు రైల్వేలైన్, హార్టికల్చర్,ఫారెస్ట్ యూనివర్సిటీలు, ఎడ్యుకేషన్ హబ్, జిల్లా ఆసుపత్రి, మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి, సమీకృత మార్కెట్,సమీకృత ఆఫీసులు,ఔటర్ రింగు రోడ్డు, అన్ని గ్రామాలకు రోడ్ల నిర్మాణం,అన్ని గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో మౌళిక సదుపాయాల కల్పన కోసం కోట్లాది రూపాయల నిధులను ముఖ్యమంత్రి కేసిఆర్ మంజూరు చేశారన్నారు. మరోసారి భారీ మెజారిటీతో కేసీఆర్‌ను గెలిపించి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా నిలిపేందుకు కలిసికట్టుగా పని చేస్తామన్నారు. అభివృద్ధి నిధుల మంజూరుకు కృషి చేసిన మంత్రి హరీష్ రావు , ఎంపీ ప్రభాకర్రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు అంబేద్కర్ విగ్రహావిష్కరణ



నవ తెలంగాణ రాయపోల్

అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా ప్రజా యుద్ధనౌక గద్దర్ వస్తున్నారని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మంచిడి స్వామి కోరారు. గురువారం రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కరపత్రం విడుదల చేశారు. మండలంలోని బేగంపేట గ్రామంలో ఈనెల 31న బేగంపేట అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో బేగంపేట అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ప్రకాష్, యూత్ సభ్యులు స్వామి, ప్రశాంత్, భూపాల్, బాలకృష్ణ,సందీప్,సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవనాల నిర్మాణం పట్టదా!

- గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు
- నిధులు మంజూరై 3 నెలైనా పనులు షురూ కాలే
- ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో కొత్త భవనాల నిర్మాణం
- పనులు చేసేందుకు ముందుకురాని సర్పంచులు, కాంట్రాక్టర్లు
- కొన్ని చోట్ల స్థల సేకరణ సమస్య



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గ్రామ పంచాయతీ సమావేశాల నిర్వహణ, పరిపాలనా వ్యవహారాల కోసం నూతన భవనాలు అవసరమని గుర్తించిన ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింద నిధులు మంజూరు చేసింది. మూడు నెలలవుతున్నా భవనాల నిర్మాణ పనులు మొదలుకావట్లేదు. కొన్ని చోట్ల స్థలాల సమస్య వల్ల ఆలస్యమవుతుంది. సర్పంచ్‌లు, కాంట్రాక్టర్లు ఈజీఎస్ నిధులనే సరికి పనులు చేసేందుకు ఆసక్తి చూపట్లేదు. గతంలో వైకుంఠదామాల నిర్మాణ పనులు చేసిన సర్పంచ్‌లు, కాంట్రాక్టర్లు బిల్లులు రాక అప్పులు చేసి తిప్పలు పడ్డారు. అందుకే పంచాయతీ భవనాల నిర్మాణ పనులకు కూడా ఎవరూ రావట్లేదంటున్నారు.

సంగారెడ్డి జిల్లాలో 134 కొత్త భవనాల నిర్మాణం

సంగారెడ్డి జిల్లాలో 647 గ్రామ పంచాయతీలున్నాయి. వీటిల్లో 134 గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు అవసరమని గుర్తించారు. జిల్లాలో 134 నూతన పంచాయతీ భవనాల్ని నిర్మించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు పంపడంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఆందోల్ పీఆర్ డివిజన్ పరిధిలో 76 గ్రామ పంచాయతీలకు రూ.15.20 కోట్లు, సంగారెడ్డి డివిజన్ పరిధిలో 58 నూతన భవనాల నిర్మాణం కోసం రూ.11.60 కోట్ల నిధుల్ని మంజూరు చేశారు. జిల్లా వ్యాప్తంగా 134 పంచాయతీ భవనాల నిర్మాణం కోసం రూ.26.60 కోట్ల నిధుల్ని మంజూరు చేశారు. సంగారెడ్డి జిల్లాలో మంజూరైన పంచాయతీలకు భవనాలు నిర్మించే పనులు ఇప్పటికీ మొదలుకాలేదు. జిల్లాలోని పలు గ్రామ పంచాయతీలక భవనాలు నిర్మించాలంటే రెవెన్యూ శాఖ స్థానికంగా ప్రభుత్వ భూమిని సేకరించారు. అట్టి స్థలాన్ని పీఆర్ ఇంజనీర్లకు అప్పజెబితే నిర్మాణ పనులు మొదలు పెడతారు. జిల్లాలో చాలా పంచాయతీల్లో ప్రభుత్వ స్థలాలు లభించట్లేదు. కొన్ని చోట్ల స్థలాలున్నా ఆ గ్రామాలు హెచ్ఎండీఏ పరిధిలో ఉండడంతో స్థల సేకరణ ప్రక్రియకు ఆటంకాలేర్పడుతున్నాయి. భూముల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. రెండు మూడు వందల గజాల స్థలం సేకరించాల్సి ఉంటుంది. అంత స్థలానికి గజానికి పాతికవేలకుపైగా పెట్టి కొనుగోలు చేయడం సాధ్యం కాని పరిస్థితి ఉంది. భవనాల నిర్మాణం కోసం అవసరమైన భూమిని సేకరించాల్సిన రెవెన్యూ అధికారులు అశ్రద్ధ చేస్తున్నారనే విమర్శ ఉంది.

మెదక్‌లో 97 కొత్త భవనాలు

మెదక్ జిల్లాలో 469 గ్రామ పంచాయతీలున్నాయి. కొన్ని పంచాయతీలకు గతంలోనే నూతన భవనాలు నిర్మించారు. అవసరమైన చోట భవనాల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం 97 గ్రామాల్లో పంచాయతీ నూతన భవనాలు నిర్మించాలని నిధులు మంజూరు చేసింది. 97 భవనాల కోసం రూ.19.40 కోట్ల నిధుల్ని మంజూరు చేశారు. 11 మండలాల్లో ఎక్కడైతే పంచాయతీ భవనాలు లేవో, శిథిలావస్థకు చేరాయో గుర్తించి 97 భవనాలు నిర్మించాలని మంజూరు చేశారు. చాలా పంచాయతీల్లో భవనాల్లేక ఇబ్బందులు పడుతున్నారు. సర్పంచులు నూతన భావనాల కోసం అధికారులు, ప్రజా ప్రతినిధుల వెంటపడితే నిధులు మంజూరు చేశారు. క్షేత్రస్థాయిలో స్థలాల్ని సేకరించడం, పనుల్ని అప్పజెప్పి నిర్మాణం చేయించడంలో అధికారులు విఫలమవుతున్నారు.

నిధులు మంజూరై 3 నెల్లాయే... ఎక్కడా పనులు మొదలుకాలే

గ్రామ పంచాయతీలకు నూతన భవనాల్ని నిర్మించాలని బావించిన ప్రభుత్వం గత డిసెంబర్ 18న ఉత్తర్వులు జారీ చేసింది. ఈజీఎస్ కింద పనులు చేపట్టాని నిధులు మంజూరు చేసింది. పంచాయతీ రాజ్ విభాగం నిర్మాణ పనులు చేయించాలి. రెవెన్యూ అధికారులు అవసరమైన స్థలాన్ని సేకరించాలి. ఈ రెండు శాఖలు సమన్వయంతో పనిచేసి నూతన భవనాల నిర్మాణం పూర్తి చేయాల్సి ఉంది. సమన్వయ లోపంతో స్థల సేకరణ పూర్తికాలేదు. మరో పక్క ఈజీఎస్ బిల్లులు ఆలస్యంగా వస్తాయనే భయంతో సర్పంచ్‌లు, కాంట్రాక్టరెవ్వరూ పనులు చేసేందుకు ముందుకు రావట్లేదు. గతంలో వైకుంఠదామాలు కట్టిన వాళ్లకు బిల్లులు రాలేదు. ఇప్పటికీ కొందరికి బిల్లులు పూర్తిగా అందలేదు. స్థల సేకరణ, బిల్లులు రాని ఇబ్బందుల వల్ల భవనాల నిర్మాణం మొదలు కావట్లేదని పలువురు సర్పంచులు పేర్కొంటున్నారు. నామినేషన్ పద్దతిలో పనులు అప్పజెప్పి చేయించాలి. అయినా ఆసక్తి చూపట్లేదంటున్నారు. ప్రభుత్వమే భవనాల్ని నిర్మించాలని సర్పంచులు కోరుతున్నారు.

త్వరలోనే ప్రక్రియ మొదలు పెడతాం

భవనాల నిర్మాణ పనులు త్వరలో మొదలవుతాయి. ఇప్పటికే మెటీరియల్ కాంపోనెంట్ కింద పనులు జరుగుతున్నాయి. భవనాల నిర్మాణ పనులు మొదలు పెట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. రెవెన్యూ వాళ్లతో సమన్వయం చేసుకుంటున్నాం. స్థలాలు సేకరించిన చోట పనులు షురూ అవుతాయి.

- జగదీశ్, పీఆర్ ఈఈ, సంగారెడ్డి
















ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి హరీశ్‌రావు

వైభవంగా సీతారాముల కల్యాణం

నవ తెలంగాణ - సిద్దిపేట

శ్రీరామనవమి సందర్భంగా పలు దేవాలయాలలో సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గణేశ్‌నగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి వారికి గద, పట్టు వస్త్రాలను సమర్పించారు. శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో మంత్రి హాజరయ్యారు. పాత గంజిలోని శ్రీ దాసాంజనేయ దేవాలయంలో, నర్సాపూర్, శ్రీనగర్ కాలనీలోని శ్రీ హనుమాన్ దేవాలయాలలో మంత్రి ప్రత్యేక పూజలను నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రాజన ర్సు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణమెదక్‌టౌన్: మెదక్ పట్టణంలో గురువారం శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీరాముడి కల్యాణానికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులు, పుర ప్రముఖులు హాజరయ్యారు.

నవతెలంగాణ-అక్కన్నపేట: అక్కన్నపేట మండలంలోని పలు గ్రామాలలో గురువారం అంగరంగ వైభవంగా డప్పు వాయిద్యాలతో సీతారామ కల్యాణ మహోత్సవాలు నిర్వహించారు. మల్లంపల్లి గ్రామంలో గత 11 ఏండ్లుగా సీతారామ కళ్యాణ మహోత్సవాలను ఆర్గనైజర్ ఆగ్రో ఇండస్ట్రీస్ ఆనందాస్ రామ్మోహన్ ఘనంగా నిర్వహిస్తున్నారు. అనంతరం అక్కన్నపేట సర్పంచ్ సంజీవరెడ్డి, ఎంపీటీసీ సాంబరాజు , గొల్లపల్లి సర్పంచ్ సంపత్, మల్లంపల్లి తిరుపతి, ఎంపీటీసీ శ్రీనివాస్, కేశవాపూర్ సర్పంచ్ రాజేశంలా ఆధ్వర్యంలో ఘనంగా కల్యాణోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామాల కుల సంఘాల, నాయకులు, మహిళలు, యువకులు తదితరులు,పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట: అక్కన్నపేట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో సర్పంచ్ సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కళ్యానానికి సిరికొండ రాజయ్య విగ్రహం అందించారు. తిరుపతి పుస్తె మట్టెలు, బీమయ్య, రవి, పెద్దాపూరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్ పట్టణంలోని శివాజీ నగర్ లోని హనుమాన్ దేవాలయం వద్ద సీతారాముల కల్యాణ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. రామాలయంలో రాములవారికి. మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీరామనవమి కళ్యాణాన్ని రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజ మల్లయ్య, కౌన్సిలర్స్ బోజు రమాదేవి , కోమటి స్వర్ణలత , పెరుక భాగ్య రెడ్డి , పున్న లావణ్య , చిత్తారి పద్మ , గోవిందు రవి , దొడ్డి శ్రీనివాస్ , బొల్లి కల్పన ,భుక్యా సరోజన , జనగామ రత్నమాల , వల్లపు రాజు , బొజ్జ హరీష్ ,వాల సుప్రజ, కోఆప్షన్ మెంబర్స్ ఐలేని శంకర్ రెడ్డి, కాశ బోయిన లలిత, సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఇంజనీర్ రవికుమార్ ,మిల్కూరి కన్నయ్య , కొమురవెల్లి రవీందర్ , పచ్చిమట్ల రవీందర్ , ఎలగంటి శ్రీనివాస్ , ఐలేని మాధవ రెడ్డి , ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ, గాంధీనగర్ కుచనపల్లి, తోటపల్లి, నాగారం, మహమ్మదాపూర్, మీర్జాపూర్, వంగ రామయ్య పల్లి , జిల్లాల గడ్డ, పోతారం ఎస్, రాములపల్లి ,మడత, పొట్లపల్లి, గ్రామాలలో గురువారం హనుమాన్ దేవాలయాలు, రామాలయా లలో వద్ద శ్రీరామనవ వేడుకలు సర్పంచ్ లు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు తోడేటి రమేష్,గంగ మదన్ మోహన్ రెడ్డి, దుండ్రా భారతి, కేసి రెడ్డి రామచంద్ర రేడ్డి, బత్తుల సునీత పిట్టల సంపత్ తరాల లతా మహేందర్ వంగ విజయలక్ష్మి స్వరూప బత్తిని సాయిలు, గీ కురు రాజేశ్వరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల: శ్రీరామ నవమిని పురస్కరించుకొని చేర్యాల పట్టణ కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో హనుమాన్, వేణుగోపాల స్వామి దేవాలయాలలో గురువారం రాముల వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చేర్యాల పట్టణ కేంద్రంలోని వేణుగోపాలస్వామి, ఆది అభయాంజనేయ స్వామి దేవాలయాలలో నిర్వహించిన కళ్యాణానికి మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు అంకుగారి స్వరూప రాణి- శ్రీధర్ రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తడక లింగం గుప్తా దంపతులు, వీరన్న పేటలో నిర్వహించిన కళ్యాణంలో సర్పంచ్ కొండపాక బిక్షపతి, ఎంపీటీసీ ఎలికట్టె శివశంకర్ గౌడ్,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మద్దూరు: మద్దూరు దూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి దంపతులు దూల్మిట్ట మండల కేంద్రంలో సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి లద్నూర్ గ్రామంలో రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు అదేవిధంగా అన్ని గ్రామాలలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్ బి ఆర్ ఎస్ మండల నాయకులు పుట్ట వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు.

నవ తెలంగాణ-గజ్వేల్ : సీతారామ ఉమామహేశ్వర దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కోర్టు మెజిస్ట్రేట్ శ్రీమతి ప్రియాంక ప్రత్యేక పూజలు చేశారు. రామాలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు శివాలయం అర్చకులు మఠం నవీన్ కుమార్ వారికి స్వామివారి ఆశీర్వాదం అందించి స్వామి వారి శేష వస్త్రాలు, ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో కళ్యాణ్కర్ నర్సింగరావు, సుంకరి బాల్ కుమార్ లింగాయత్, జంగం రమేష్ గౌడ్ , శ్రీధర్, కోర్టు కానిస్టేబుల్స్ కుమార్ , అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : గజ్వేల్ లోని నల్లవాగు హనుమాన్ దేవాలయంలో, కేసారంలోని శ్రీరాములవారి దేవాలయంలో పుట్టపర్తి సాయిబాబా ఆలయంలో శ్రీరాములవారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకమైన పూజలు చేసి పలువురు ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కార్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ,జెడ్పిటిసి పంగా మల్లేశం, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య బాలేష్,స్వామి చారి,దయానంద్ రెడ్డి,నాయిని ప్రతాప్, కొండల్ రెడ్డి,శంకరయ్య ,వెంకటేశం తదితరులున్నారు.

నవతెలంగాణ-దుబ్బాక: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక పట్టణ కేంద్రంతో పాటు ఆయన స్వగ్రామం పోతారంలో నిర్వహించిన సీతారామ కల్యాణ మహోత్సవ వేడుకల్లో ఎంపీ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. దేవాలయాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు.కేసిఆర్ అకుంఠిత దీక్షతో సిద్దిపేట జిల్లాలో కొండపోచమ్మ,మల్లన్న సాగర్,రంగనాయక సాగర్ లను నిర్మించి కాలువల ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తున్నారని వెల్లడించారు.తెలంగాణ సంక్షేమ పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేయడానికే బీఆర్ఎస్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పోతారం సర్పంచ్ గడిల జనార్ధన్ రెడ్డి,జెడ్పిటిసి కడతాల రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి,కొత్త కిషన్ రెడ్డి,చింతల కృష్ణ,బిఆర్ఎస్ దుబ్బాక మండలాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్,గన్నె భూమిరెడ్డి,హార్డ్ వర్కర్ పండు,పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో అంగరంగ వైభవంగా రాములోరి కల్యాణం నిర్వహించారు. గురువారం జప్తి లింగారెడ్డి పల్లి,వెంకట్రావు పేట, తొగుట, తుక్కాపూర్ ఎక్స్ రోడ్,కాన్గల్,లింగంపేట, గోవర్ధనగిరి, గుడికందుల, గణపూర్, బండారు పల్లి,పెద్ద మాసా న్ పల్లి ,ఎల్లారెడ్డిపేట గ్రామాలలో ప్రజలు, యువకు లు,వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని శీతా రాముల కల్యాణం ఘనంగా నిర్వ హించారు.అనంతరం ప్రత్యేక పూజలు,అన్నదాన కార్యక్రమాలు నిర్వ హించారు. దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బీజేపీ సీనియర్ నాయకుడు విభీషన్ రెడ్డి, సిలి వేరి మల్లారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేశారు.





నవతెలంగాణ 2
సంగారెడ్డి
శుక్రవారం 31 మార్చి 2023



శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్న కలెక్టర్

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని శ్రీరామ్ మందిరంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ భగవవంతుడిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, సామాజిక కార్యకర్త ఢిల్లీ వసంత్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-రామచంద్రాపురం

వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పటాన్చెరు శాసనస భ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని మేఫేయిర్ విల్లాస్‌లో బీఆర్ఎస్ నాయకులు భూపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. అనంతరం శ్రీరామనవమి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సీతారాముల కళ్యాణం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, పార్టీ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





రాములు యాదవ్‌ను సన్మానించిన ఢిల్లీ వసంత్

నవతెలంగాణ-జహీరాబాద్

ఇటీవలే జరిగిన ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధిం చిన రాములు యాదవ్‌ను సామాజిక కార్యకర్త ఢిల్లీ వసంత్ సన్మానించారు. గురువారం వసంత్ తన బృందంతో కలిసి రాములు యాదవ్ కార్యాలయంలో ఆయన్ను పూలమాల, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్, శీను, రాములు, నర్సింలు, ప్రభువు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలతో యువతలో మార్పు

నవతెలంగాణ-జహీరాబాద్



సమాజంలో మార్పు కోసం ఎన్ఎస్ఎస్ కృషి ఎంతో అభినందనీయమని ఆచార్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హరికుమార్ అన్నారు. ఆచార్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో అల్గోల్, పొట్టిపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను గురువారం ప్రిన్సిపల్ మరియు చైర్మన్ డాక్టర్ సిహెచ్ హరికుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ హై స్కూల్ అల్గోల్ ప్రధాన ఉపాధ్యాయుడు సంగమేశ్వర్ పాల్గొన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ చైర్మెన్ మాట్లాడుతూ.. నవ సమాజ నిర్మాణంలో యువత ముందుండాలని వాలంటీర్లకు సూచించారు. నేడు రెండో రోజులో భాగంగా యూనిట్ వన్ అల్గోలో యూనిట్ త్రీ పొట్టుపల్లిలో ర్యాలీలు నిర్వహించి, గ్రామ ప్రజలకు విద్య ఆవశ్యకతపై మూఢనమ్మకాలపై గ్రామ పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. పాఠశాలలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తూ చెట్లకు రక్షణ కవచాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జి శ్రీనివాస్ రెడ్డి యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్ రామచంద్రం, యూనిట్ 3 ప్రోగ్రాం ఆఫీసర్ నందు గౌడ్ మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు.

గీతం విద్యార్థులకు ఉత్తమ మౌఖిక ప్రదర్శన అవార్డు

నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాద్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ చివరి ఏడాది విద్యార్థులు నికిత్ పట్వార్, ఇర్షాద్ ఇస్మాయిల్, బి. లక్ష్మి వినయ్లు ఉత్తమ మౌఖిక ప్రదర్శన అవార్డును గెలుచున్నట్టు ఆ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.సత్యప్రసాద్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ శాస్త్ర-సాంకేతిక పరిశోధనా మండలి (సెర్బ్) సౌజన్యంతో గుంటూరు, విజ్ఞాన్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'ఫంక్షనల్ మెటీరియల్‌లో వర్తమాన పురోగతి' అనే అంశంపై ఇటీవల నిర్వహించిన జాతీయ సదస్సులో ఈ అవార్డును గెలుచుకున్నట్టు వివరించారు. ఇందులో భాగంగా, 'డెవలప్మెంట్ ఆఫ్ లెట్ వెయిట్ హై ఎంట్రోపీ అల్లాయ్స్ బై మెకానికల్ అల్లాయింగ్' అనే అంశంపై విద్యార్థులు సమర్పించిన పరిశోధనా పత్రం ఈ అవార్డును సాధించినట్టు తెలియజేశారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. సీతారామయ్య, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వి.హిమబిందు, ఇతర అధ్యాపకులు ఉత్తమ మౌఖిక ప్రదర్శన అవార్డును పొందిన ఈ ముగ్గురు విద్యార్థులను అభినందించారు.

చలివేంద్రాన్ని ప్రారంభోత్సవంలో బాలసుబ్రహ్మణ్యరెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాలిటీలోని గాంధీనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బస్వరాజ్ శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బొల్లారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంతిరెడ్డి బాలసుబ్రహ్మణ్యరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శ్రీరామనవమి పండుగ సందర్భంగా తమ పార్టీ కార్యకర్త చలివేంద్రం ఏర్పాటుచేసి మట్టికుండలో ఆరోగ్యకరమైన చల్లటి నీటిని ప్రజలకు అందజేయడం ప్రశంసనీయమన్నారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దుర్గామాత ఆలయంలో ఘనంగా నవమి వేడుకలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం




దుర్గామాత ఆలయంలో నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం ఆలయ చైర్మన్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ దీనానాథ్ ఆధ్వర్యంలో పురోహితులు వేదపండితులు మధ్య ముత్యాల తలంబ్రాలతో పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శివ నారాయణ షా, జె జె సింగ్, రాజారాం, రాంబచన్, గణేష్, చంద్రశేఖర్ మేస్త్రి, ముకేశ్, చందన్, రాంవిలాస్, బిజయ్ సన్, కెకె తివారీ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఖేడ్‌లో నేడు డయల్ యువర్ డి.ఎం

నవతెలంగాణ-నారాయణఖేడ్

నారాయణఖేడ్‌లో నేడు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు డిపో మేనేజర్ మల్లేశయ్య తెలిపారు. ప్రస్తుతం ఖేడ్ నియోజకవర్గ పరిధిలోని ప్రయాణి కులకు ఆర్టీసీ ద్వారా అందజేస్తున్న సేవల్లో సలహాలు, సూచనలకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. సలహాలు సూచనల కోసం ఫోన్ నెంబర్ 9440 149896ను సంప్రదించాలన్నారు.

మృతురాలి కుటుంబానికి రూ.10 వేల సాయం



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన పరికిబండ దివ్య(22) అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయాన్ని అనంతారం గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందించి మృతురాలు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతేకాకుండా తన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి ద్వారా మృతురాలి తండ్రి పరికిబండ గోపాల్‌కు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిమ్ముల దీపా నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ పెరుగు స్వరూప లక్ష్మణ్, జింక గోపాల్ ముదిరాజ్, మహేష్ యాదవ్, వార్డ్ మెంబర్ పెరుగు రమణ, కొరివి బిక్షపతి ముదిరాజ్,తలారి నర్సింలు,కావలి నర్సింగరావు,మన్నె శ్రీనివాస్, ఉట్ల ఎల్లారెడ్డి,పర్కిబండ శ్రీశైలం, నరసింహులు,భాస్కర్ తదితరులు ఉన్నారు.

పీఎన్ఆర్ టౌన్షిప్‌లో సీతారాముల కళ్యాణం

నవతెలంగాణ-పటాన్‌చెరు



మండల పరిధిలోని పీఎన్ఆర్ టౌన్షిప్‌లో గురువారం సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించినట్టు కమిటీ జనరల్ సెక్రటరీ నల్లనగుల మురళీ తెలిపారు. టౌన్షిప్‌లోని భక్తులు పెద్ద ఎత్తున హాజరై సీతారాముల కళ్యాణాన్ని వీక్షించారన్నారు. ఈ కల్యాణాన్ని తమ చేతుల మీదుగా జరిపించడం ఆనందంగా ఉన్నదన్నారు. ఈ కర్యాక్రమంలో కమిటీ సభ్యు లు మురళి, సంజీవరెడ్డి, భరత్, నాగరాజు, శంకర్, శివ, సిద్ధు, విక్రం, రామకృష్ణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఒకరి నిర్లక్ష్యం..

మరొకరికి ప్రాణ సంకటం

- పనికోసం వచ్చి ప్రాణాలు కోల్పోతున్న కార్మికులు
- పరిశ్రమల్లో పెరుగుతున్న ప్రమాదాలు
- రోడ్డు పాలవుతున్న కుటుంబాలు





నవతెలంగాణ-జిన్నారం

ఉపాధి కోసం కన్నవారిని, ఉన్న ఊరిని వదిలి వలస వచ్చి పరిశ్రమల్లో పనులు చేస్తున్న పేదలకు.. యాజమాన్యం నిర్లక్ష్యం ప్రాణ సంకటంగా మారింది. కంపెనీలో కనీస సేఫ్టీ పరికరాలు లేకపోవడంతో ప్రమాదాల బారిన పడి కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఉపాధి కోసం వచ్చి.. పరిశ్రమల్లోనే విగతజీవులుగా మారుతున్నారు. కుటుంబ పెద్ద మరణంతో ఆయన కుటుంబ పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. కొందరు చిన్న వయస్సులోనే ప్రాణాలు కోల్పోయి.. తల్లిదండ్రులకు, కట్టుకున్న వారికి పుట్టెడు దు:ఖాన్ని మిగిల్చుతున్నారు. పరిశ్రమల్లో ఇటీవల కాలంలో తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో కార్మికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

జిన్నారం ఉమ్మడి మండల పరిధిలోని ఖాజిపల్లి బొల్లారం, గడ్డపోతారం, చెట్ల పోతారం, అలీ నగర్, కిష్టయ్యపల్లి, మాదారం, బొంతపల్లి, గుమ్మడిదల కానుకుంట, అన్నారం, మంబాపూర్, వావిలాల తదితర ప్రాంతాలు పారిశ్రామికంగా విస్తరించాయి. సదరు పరిశ్రమల్లో వందలాది మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు. అయితే ఈ పరిశ్రమల్లో అప్పుడప్పుడు జరుగుతున్న ప్రమాదాలను చూసి వారు భయభ్రాంతులకు గురవుతున్నారు. పరిశ్రమల డొల్ల తనమా? భద్రత అంశాల వ్యవహారం తూతూ మంత్రమేనా? నిర్వహణ నిర్లక్ష్యమా, సాంకేతిక అంశాల అవగాహన లోపమా?.. ఏది ఏమైనా కండ్ల ముందే తోటి కార్మికులు మృత్యుఒడికి చేరడం ఒకింత వారికి ఆందోళన కలిగించే అంశమే. అయినప్పటికీ జీవనోపాధి కావడంతో తప్పక పనులు చేయాల్సిన దుస్థితి నెలకొంటున్నది.

ప్రమాదాల తీరు... ప్రాణాలు బేజారు

ఉమ్మడి జిన్నారం మండలంలో ఆయా పరిశ్రమల్లో జరిగిన ప్రమాదాలను ఓసారి గుర్తు చేసుకుంటే... గత ఫిబ్రవరి నెల 5న ఖాజీపల్లి పారిశ్రామిక వాడలోని కేకులే ఫార్మా లిమిటెడ్‌లో గల నాల్గో బ్లాక్‌లో షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మరో రెండు రోజుల అనంతరం గడ్డిపోతారం ఇండస్ట్రీ ఏరియాలోని లీ ఫార్మా కంపెనీలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దట్టమైన పొగలు రావడంతో వెంటనే కార్మికులు, ఉద్యోగుగులు పరుగులు తీయడం, మంటలనార్పడానికి ఫైర్ ఇంజన్లు రావడం, కొందరికి గాయాలు కావడం తమను తీవ్రంగా కలిసి వేసినట్టు ఆ ప్రాంత కార్మికులు వాపోయారు. గత జనవరి మాసంలో గడ్డపోతారం మైలాన్ పరిశ్రమంలో మంటలు చెలరేగడంతో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోవడం అందరిని కలిచివేసింది. డిసెంబర్ 2020లోఐడీఏ బొల్లారం పారిశ్రామికవాడలోని వింధ్యా ఆర్గానిక్ పరిశ్రమలో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 8 మంది కార్మికులకు గాయాలై ఘటన నేటికీ కండ్లముందే కదలాడుతున్నదని కార్మికులు వాపోతున్నారు. 2022 మే మాసంలో జిన్నారం మండలం ఐడిఏ బొల్లారం పారిశ్రామిక వాడలోని మీనాక్షి పరిశ్రమలో ఒక్కసారిగా బాయిలర్ పేలడంతో కార్మికుడు హేమంత్(30) పూర్తిగా కాలిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. ఇలాంటి కొన్ని ఘటనలు చూసినప్పుడు గుండె ఆగినంత పని అవుతున్నదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా పరిశ్రమ యాజమాన్యంతగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నష్టపరిహారం ప్రాణాలను తెచ్చి ఇస్తుందా ?

పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగి దరిమిలా ప్రాణాలు కోల్పోయిన కార్మిక కుటుంబాలకు, క్షతగాతులైన వారికి యాజమాన్యం ఎంతోకొంత పరిహారాన్ని అందజేస్తున్నాయి. అయితే ఎంత పరిహారం ఇచ్చినా పోయిన ప్రాణం వస్తుందా.. ప్రమాదాలు జరగకుండా ముందే జాగ్రత్తలు వహిస్తే బాగుంటుంది కదా అని పలువురు కార్మికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

అవగాహన పెంచండి.. ప్రమాదాలు నివారించండి

ప్రమాదాలు జరగకుండా ఇటు అధికార వర్గం.. ఇటు యాజమాన్యం ప్రత్యేకమైన ప్రణాళికలతో చర్యలు చేపటాలని పలువురు చెబుతున్నారు. పారిశ్రామిక కార్మికులకు అవగాహనను కల్పిస్తూ, సాంకేతిక పరమైన అంశాలపై ప్రాథమికంగా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించాలని కోరుతున్నారు. ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం లాంటివి పూర్తిస్థాయిలో చేపటాలంటూ జిన్నారం మండల పారిశ్రామిక కార్మిక లోకం ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికార విభాగానికి, యాజమాన్యులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

వైభవంగా రాములోరి కల్యాణం

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన ప్రముఖులు























నవతెలంగాణ-జోగిపేట

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం రోజున ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. అభిజిత్ లగ్నంలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలు ఆలయాల్లో ప్రముఖులు పాల్గొని పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు.

అందోల్-జోగిపేట నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో, డాకూర్‌లోని దేవాలయం వద్ద జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి దంపతులు సీతారాముల కల్యాణాన్ని జరిపించారు. జోగిపేటలోని పబ్బతి హనుమాన్ వద్ద మునిస్పల్ కౌన్సిలర్ ఎ.చిట్టిబాబు, నాయకుడు రఘు దంపతులు, వీర హనుమాన్ దేవాలయాల వద్ద పురం లక్ష్మణ్, రుద్రారం మాణయ్య, రాచకొండ కిరణ్, శ్రీనివాస్‌ల దంపతులు కళ్యాణం చేశారు. పండితులు లక్ష్మణ్ చారీ, కృష్ణ మూర్తి వేద పండితుల మంత్రోచ్చరణలతో కల్యాణ వేడుకలను నిర్వహించారు.. పబ్బతి హనుమాన్ దేవాలయం వద్ద కీర్తిశేషులు ఆకుల అంజయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు ఆకుల మానయ్య, ఆకుల రాంబాబు, ఆకుల చిట్టిబాబు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కల్యాణంలో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ, త్రిష, తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు మఠం బిక్షపతి లు హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్ల య్య, మాజీ ఎఎంసీ చైర్మన్‌లు మల్లికార్జున్, డీబీ.నాగ భూషణం, జోగినాథ రథోత్సవ కమిటీ ఆర్గనైజర్ పి.శివశేఖ ర్, ఎంపీపీ బాలయ్య మున్సిపల్ కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : పటాన్‌చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవం కన్నుల పండుగ్గా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహి పాల్‌రెడ్డి దంపతులు, వారి కుటుంబ సభ్యులు మేళ తాళాల మధ్య తమ స్వగృహం నుండి వేడుకగా బయలుదేరి స్వామి వార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. మధ్యా హ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో అర్చకులు సాంప్రదా యబద్ధంగా కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పటాన్‌చెరు పట్టణం మొత్తం విద్యుత్ దీపాల వెలుగులతో నిండి పోయిం ది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆ భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేలు సత్యనారా యణ, నందీశ్వర్‌గౌడ్, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టుకు మార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జెడ్పీటీసీ జైపాల్, మాజీ కార్పొరేటర్ సపాన్ దేవ్, ఆలయ కమిటీ చైర్మెన్ మనోహం రెడ్డి, గూడెం మధుసూదన్‌రెడ్డి, పట్టణ పెద్దలు పాల్గొన్నారు.

పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడ శ్రీ ప్రసనాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవం లో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

నారాయణఖేడ్ : ఖేడ్ పట్టణంలోని పురాతన రామాలయంలో సీతాసమేత శ్రీరామచంద్రుడికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, సతీమణి జయశ్రీ భూపాల్‌రెడ్డిలు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అంతకుముందు పూర్ణకుంభంతో వేద పండితులు వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మున్సిపల్ ఛైర్మెన్ రుబీనా నజీబ్,వైస్ చైర్మన్ పరశురాం, ఎంపీటీసీ అశోక్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు సంధ్యారాణి రామక్రిష్ణ, మహెంద్రకర్ వివేకా నంద, కోఆప్షన్ సభ్యులు అంబదాస్, మున్సిపల్ బి ఆర్ ఎస్ ఎస్టీ అధ్యక్షులు నగేష్ సేట్ తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్‌లోని పురాతన భవ్య రామ మందిరంలో గల రాములోరిని డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖరరెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఖేడ్ నియోజకవర్గం పచ్చని పంటలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని రాములోరికి మొక్కులు చెల్లించుకు న్నారు. ఈ కార్యక్ర మంలో మునిసిపల్ ఫ్లోర్ లీడర్ శంకర్ సెట్, కౌన్సిలర్ వివేకానంద, ఈశ్వరప్ప మాజీ సర్పంచ్, పవన్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : రామచంద్రాపురం, భారతి నగర్ డివిజన్లోని కాలనీల్లో శ్రీరామనవమి పండుగ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి దంపతులు పాల్గొని కళ్యాణాన్ని జరిపించారు. అలాగే శ్రీనివాస్ నగర్ కాలనీలో సీతారాముల కళ్యాణంను రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ దంపతులు నిర్వహించారు. బండ్లగూడలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలలో చైర్మన్ లలితా సోమిరెడ్డి మరియు వైస్ చైర్మన్ రాముల గౌడ్ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ అంజయ్య, బీఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్, డివిజన్ అధ్యక్షులు గోవింద్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్..

తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిన్నారం : మండల కేంద్రమైన జిన్నారంలో గురువారం శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన సీతారాముల కళ్యణోత్సవానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్ లు ముఖ్యఅ తిథులుగా హాజరయ్యారు. బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ సంజీవ, ఆలయ కమటీ చైర్మెన్ భోజిరెడ్డిలు వారికి స్వాగతం పలికారు. కళ్యణోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి చంద్రారెడ్డి, పటాన్చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్, ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్ ,సంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి వంగేటి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే జిన్నారం మండల పరిధిలోని గడ్డపోతారం వావిలాల మాదారం,మంగంపేట దాదిగూడెం సోలక్‌పల్లి తదితర ప్రాంతాల్లో రాముల వారి కళ్యాణంతో పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

అమీన్‌పూర్ : అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దంపతులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ దంపతులు సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొని స్వామివార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కాలనీల ప్రతినిధులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండలంలోని గుమ్మడిదల, బొంతపల్లి, దోమడుగు, అన్నారం, కానుకుంట, రామిరెడ్డి భాయ్ తదితర గ్రామాల్లో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఆలయ కమిటీలు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో అన్నదాన సంతార్పణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.

సదాశివపేట : హనుమాన్‌నగర్ శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ మందిరంలో పూజారి శివకోటి ఆధ్వర్యంలో కుర్మ సంఘం జిల్లా యువత అధ్యక్షులు కొల్కూరు ప్రవీణ్ కుమార్ వరలక్ష్మి దంపతులు సీతారామ కళ్యాణాన్ని కన్నుల పండుగ్గా జరిపించారు. అనంతరం భాగ్యరేఖ అకాడమీ వారితో నాట్య ప్రదర్శన, వివిధ సంస్కృతి కార్యక్రమాలు చేపటారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాద వితరణ చేశారు.

సంగారెడ్డి : శ్రీరామనవమిని పురస్కరించుకుని ఫసల్వాది గ్రామంలో వరుడు రాముడి తరుపున వేణుగోపాల్ రెడ్డి, వధువు సీతమ్మ తరపున అచ్చిని మల్లేశంలు శ్రీ సీతారాముల కల్యాణోత్సవం కుదిర్చుకొని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి గ్రామ సర్పంచ్ పట్నం నిర్మలాదేవి మాణిక్యం ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

చిరుధాన్యాల కృషి వలుడికి శ్రద్ధాంజలి

నవతెలంగాణ-జహీరాబాద్

డీడీఎస్ పస్తపూర్‌లో చిరుధాన్యాల కృషి వలుడి సతీష్‌కు గురువారం సంస్మరణ సభ, పెద్ద కర్మ నిర్వహించారు. ఈ సంద ర్భంగా జహీరాబాద్ ప్రాంతంలోని దళిత మహిళలకు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. జాతీయ, అంతర్జాతీయంగా వివిధ సంస్థల అధిపతులు తాము ఈ ప్రాంతానికి చేసిన సేవల గురించి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అమెరికాన్ బ్యాంకర్, ఫౌండర్ ఆఫ్ యస్‌కెయస్ మైక్రో ఫైనాన్స్ ఆకుల విక్రమ్ మాట్లాడుతూ.. తాను చదువు పూర్తి కాగానే మొదట సతీష్ సార్ దగ్గర శిష్యుడిగా చేరి పని నేర్చుకున్నట్టు తెలిపారు. సిద్ధాంతాలు, విలువలు కోసం ఈ ప్రాంతంలోని దళిత మహిళల అభివృద్ధి కోసం తన కుటుంబాన్ని జీవితాన్ని త్యాగం చేసిన మహాపురుషుడు సతీష్ సార్ అని కొనియాడారు. ఆ తర్వాత డీడీఎస్ బోర్డు మెంబెర్ ప్రొఫెసర్ సంజయ్ మాట్లాడుతూ.. సతీష్ తాను నమ్మిన సిద్ధంతం కోసం ఏదైనా పోగుట్టుకునే గొప్ప వ్యక్తిత్వం గలవాడు అన్నారు. ఎల్లప్పుడూ ఈ ప్రాంతంలోని దళిత మహిళలను ఎలా అభివృ ద్ధిలోకి తీసుకురావాలనే విషయాల గురించే మాటలాడేవారని గుర్తు చేశారు. అనంతరం డా. వినోద్ పావురాల డీన్-కమ్యూనిటీ సైన్స్ కేంద్రియ విశ్వ విద్యాల యం మాట్లాడుతూ.. తనకు ఈ ఉద్యోగం రావడానికి సతీష్ సారే కారణమని.. 1995 నుంచి తన విశ్వావిద్యాలయం పిల్లలను డీడీఎస్‌కి తీసుకొని వచ్చి వీడియో రికార్డింగ్, కమ్యూనిటీ రేడియో గురించి నేర్పించేవా డన్నారు. 'నాకు మూడు బంగారు పథకాలు వచ్చినప్పుడు రాని ఆనందం.. డీడీఎస్ బోర్డు మెంబెర్‌గా తీసుకున్నప్పుడు వచ్చింది' అని అన్నారు. డా. రుక్మిణీరావు మాట్లాడుతూ.. నాడు ఈ ప్రాంతంలో పిల్లలను పటేళ్ల దగ్గర పనులకు పంపించే అలవాటు ఉండగా.. వారి తల్లిదండ్రులకు డీడీఎస్ ద్వారా పచ్చశాల పెట్టించి.. పిల్లలను తిరిగి పాఠశాలకు పంపించామన్నారు. జాతీయ జీవ వైవిధ్యం పై మొదటగా డీడీఎస్ మహిళలు డాక్యుమెంటేషన్ చేసి పంపడంలో సతీష్ కృషి చాలా ఉందని కొనియాడారు. జోగినాయుడు యస్ విడి యస్ విశాఖపట్నం, సరస్వతీ సబలా విశాఖపట్నం, పొన్ను తాయి విమెన్ కలెక్టీవ్ తమిళనాడు, ఆశిష్ కోటరీ, వికల్ప సంగం, కవిత, జన విజ్ఞాన వేదిక నర సింహ రెడ్డి, నిమ్మ య్య పిలిపు సంగం, ఢిల్లీ వసంత్, మహిళా రైతులు పాల్గొన్నారు.





సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని అక్సాన్పల్లిలో ఎన్ఆంఈజీఎస్ కింద మంజూరైన రూ.10 లక్షలతో సీసీరోడ్డు పనులను గురువారం ఆందోల్ జెడ్పీటీసీ రమేష్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ జగదీష్, నాయకులు రాజు, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయ చైర్మన్‌గా చిలకమర్రి గోవిందు కృష్ణ



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం వడియారం గ్రామంలోని శివ పంచాయతన దేవాలయానికి గ్రామ పెద్దలందరూ గ్రామపంచాయతీ పాలకవర్గం, యువజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఆలయ చైర్మన్ ఎన్నికల్లో వడియారం గ్రామానికి చెందిన చిలుకమర్రి గోవింద్ కృష్ణను ఏకగీగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పున్న యాదగిరి, కోశాధికారిగా కుమ్మరి రాజారాం, కార్యదర్శులుగా చింతకింది రామస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వడియారం గ్రామ సర్పంచ్ వడ్డేపల్లి తిరుమల నర్సింలు, ఎంపీటీసీ బిక్కి లక్ష్మీ రమేష్ ,ఉప సర్పంచ్ గిరి గౌడ్ , గ్రామ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పనుల నిర్వహణపై ఎమ్మెల్యే ఆగ్రహం



నవతెలంగాణ-హవేలీఘనపూర్

హవేలీ ఘనపూర్ గ్రామంలో జరిగిన శ్రీరామ కళ్యాణ మహెూత్సవంలో మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. హవేలీఘనపూర్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తుంటే అధికారులు పరిశీలించకపోవడం పట్ల ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా నిర్మాణాలు ఎలా చేపడతారని, ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు నోముల శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, మ్యకల సాయిలు, రామచంద్రారెడ్డి, నాగరాజు, శ్రీకాంత్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు భక్తి భావం కలిగి ఉండాలి

రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని, దాంతో మానసిక ఉల్లాసం పెరుగుతుందని రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని కూచారం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పూజారులు ఎలక్షన్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శాంతి సహనంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ యంజాల విఠల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యంజాల ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ జక్కిడి నరెందర్‌రెడ్డి (బుల్లెట్ రాజు), తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకులు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు లకావత్ రమేష్ నాయక్, ఎమ్మెల్యే మదన్ రెడ్డి చేత కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం రమేష్ నాయక్ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

పాటల సిడిని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, కళాకారుడు నీరుడి శ్రీశైలం రూపొందించిన, మంచి మనసు కలిగినోడు అనే పాటల సీడిని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శిశు మందిరాలు సంస్కృతికి నిలయాలు

ఘనంగా సరస్వతీ విద్యాపీఠం ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

శ్రీ సరస్వతి శిశు మందిరాలు సంస్కృతికి నిలయాలని సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, పేట ఎస్ఐ బాలరాజు అన్నారు. గురువారం స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిరంలో విద్యాపీఠం ఆవిర్భవ దినోత్సవం వేడుకల్లో హజరై మాట్లాడారు. శిశుమందిరాలు దేశభక్తి, క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్నారన్నారు. శిశుమందిరాల్లో ధర్మం ప్రకారం విద్యాబోధన చేస్తూ శ్రీరాముడు సీతలో ఉన్న భావాలను విద్యార్థుల్లో నింపేందుకు పాఠశాలలు ప్రారంభించారన్నారు. 1987లో ఉత్తర భారత దేశంలో గోరకపూర్లో శిశు మందిర్ ప్రారంభించబడిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోని నిర్మల్లో 1970లో శిశుమందిరం ప్రారంభం కాగా పెద్దశంకరంపేటలో 1980 సంవత్సరంలో శిశు మందిరం ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షులు దాదిగారి గంగాధర్, సభ్యులు రవివర్మ, సంగమేశ్వర్, జైహింద్రెడ్డి, పూర్వ విద్యార్థులు కృష్ణమూర్తి, సీతారామరావు, సతీష్ గౌడ్, ప్రబాకర్, గాండ్ల సర్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి భూమి వితరణ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాభివృద్ధికి స్థానికుడు బలేని శ్రీనివాస్ రెడ్డి తన వ్యవసాయ సాగు భూమి నుంచి తాత నానమ్మ బలేని సీతరాంరెడ్డి రామవ్వ జ్ఞాపకార్థం సుమారు 30 గుంటల భూమిని గురువారం ఆలయ పాలకవర్గ సభ్యుల సమక్షంలో వితరణ చేశారు. సుమారు రూ.50 లక్షల విలువ చేసే భూమిని తాత నానమ్మల జ్ఞాపకార్థం ఆలయాభివృద్ధికి విరాళంగా అందజేయడం అభినందనీయమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ కమిటి చైర్మన్ బండారి రాములు, మాజీ ఎఎంసీ చైర్మన్ అక్కరవేణి పోచయ్య తదితరులున్నారు.

అంగరంగ వైభవంగా సీతారామ కల్యాణం







నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో గురువారం శ్రీ సీతారామ స్వాముల కల్యాణంను ఘనంగా నిర్వహించారు. సీతారామ కళ్యాణ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. రాముల వారి కళ్యాణం సందర్భంగా గ్రామాలలో పండగ వాతావరణం కనిపించింది. ప్రతి ఒక్కరు దేవాలయాలకు పోటెత్తారు. కూచారం గ్రామంలో సర్పంచ్ జక్కిడి నరెందర్‌రెడ్డి (బుల్లెట్ రాజు), మాజీ ఎంపీటీసీ నాయిని లక్ష్మీ నర్సింలుగౌడ్, మనోహరాబాద్‌లో రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, కాళ్ళకల్‌లో రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, నాయకులు లద్దిపీర్ల శ్రీనివాస్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో శ్రీసీతారామ స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. సీతారామ స్వామి కళ్యాణం సందర్భంగా ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూచారం, కాళ్ళాకల్, తూప్రాన్, మనోహరాబాద్, ఇస్లాంపూర్ గ్రామాలో నిర్వహించిన సీతారామ కల్యాణోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేయగా ప్రజలు నాయకులు పెద్ద ఎత్తున హజరయ్యారు. ఈ కార్య క్రమాలలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు యంజాల సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యంజాల ప్రభాకర్‌రెడ్డి, కూచారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నరేష్ ముదిరాజ్, నాయకులు పురం రవిముదిరాజ్, ఉపసర్పంచ్ నాయిని అంజనేయులుగౌడ్, ఉదయ్‌రంజన్‌గౌడ్, కాళ్ళాకల్‌లో తాజా మాజీ ఇంచార్జ్ సర్పంచ్ ఎస్సీ కాళీదాసన్, మల్లారెడ్డి, ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్‌లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సీతారాముల కళ్యాణం గురువారం కన్నుల పండవగా జరిగింది. సీతారాముల కళ్యాణంలో భాగంగా నర్సాపూర్ మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో ఉన్న సీతారామాలయంలో సీతారాముల కల్యాణం వేద పండితులు హరి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డిలు, హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, నర్సాపూర్ ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు, టీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ గుప్తా తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి వెల్దుర్తి మాసాయి పేట మండలంలోని గ్రామాల్లో గురువారం జరిగిన సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మాసాయిపేట మండలం బొమ్మరం గ్రామపంచాయతీ పరిధిలో వెల్దుర్తి మండలం హస్తాల్ పూర్ గ్రామ శివారులో నరసింహస్వామి గుట్టపై కుకునూరు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో, అందుగులపల్లి మానేపల్లి కుకునూర్ గ్రామాల్లోని పలు దేవాలయాల్లో జరిగిన సీతారాముల కల్యాణం మహెూత్సవంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజలు పాల్గొన్నారు. లోక కళ్యాణం కోసం భగవంతుడు శ్రీరాముని రూపంలో మానవ జన్మ పొందారని యావత్తు మానవాళికి శ్రీరాముని జీవితం ఆదర్శప్రాయమని వక్తలు పేర్కొన్నారు శ్రీరాముడు తల్లిదండ్రుల పట్ల తమ్ముళ్ల పట్ల భార్య పట్ల చూపించిన గౌరవం అభిమానం ప్రస్తుత కుటుంబ వ్యవస్థకు ఆదర్శనీయమని కొనియాడారు.

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

మండల కేంద్రమైన పెద్దశంకరంపేట రామాలయంలో సీతారాముల కల్యాణోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక రామాలయంలో సీతారాముల విగ్రహాలకు ఆలయ ఆవరణలో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చరణల మధ్య మంగళ వాయిద్యాలతో కల్యాణం రమణీయంగా నిర్వహించారు. ఆలయం ఆవరణలో ప్రత్యేక కళ్యాణ మండపం ఏర్పాటు చేసి పందిరి ఏర్పాటు చేశారు. పెద్దశంకరంపేట పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, గ్రామ పెద్దలు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం, ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆయా కుల సంఘాల బాధ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, యువజన సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలను తిలకించడానికి భక్తులు, మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళీ పంతులు, కమిటీ సభ్యులు కందుకూరి రవీందర్, వేణుగోపాల్ గౌడ్, సుబాష్ గౌడ్, ఆర్ఎన్ సంతోష్, దాదిగా గంగాధర్, గడ్డం వెంకటేశం, రాగం సిద్దు, శ్రీను,పేట ఎస్ఐ బాలరాజు తదితరులున్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

శ్రీరామనవమిని పురస్కరించుకొని మండల పరిధిలోని చల్మేడ. నిజాంపేట కల్వకుంట, కె వెంకటాపూర్, నార్లాపూర్ నస్కల్, గ్రామాలలో శ్రీరాముని కల్యాణ మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు కాంటారెడ్డి తిరుపతిరెడ్డి నిజాంపేటలోని సీతారాముల కల్యాణ మహెూత్సవానికి వచ్చి శ్రీరామచంద్రమూర్తికి ప్రత్యేక పూజలు చేశారు. కల్వకుంటలో సర్పంచ్ తమన్నగారి కృష్ణవేణి మధుసూదన్ రెడ్డిల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. నార్లాపూర్‌లో సర్పంచ్ అమరసేనారెడ్డి , కే వెంకటాపూర్‌లో బిక్షపతి, ఈ కార్యక్రమంలో చల్మేడ ఆలయ వైస్ చైర్మన్ రాం రెడ్డి, సర్పంచ్ నరసింహ రెడ్డి, ఉప సర్పంచ్ రమేష్,మల్లన్న గుడి చైర్మన్ మల్లేశం, కల్వకుంట చంద్ర రెడ్డి, చక్రవర్తి, నిజాంపేట జ్యోతిభరత్ రెడ్డి , చంద్రకాంత్ గౌడ్ , నాయిని లక్ష్మణ్, జీడి రామా గౌడ్, సర్పంచ్ అనూష లక్ష్మీనరసింలు,, ఎంపీటీసీ లహరి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కన్నగారి లింగం గౌడ్, పల్లె రామచంద్ర గౌడ్, పంజా మహేందర్, మారుతి, వార్డు సభ్యులు మావురం రాజు, ఆముదరాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొల్చారం

మండల కేంద్రం కొల్చారంతో పాటు వరిగుంతం, సంగాయిపేట, రంగంపేట, పైతర అంసానిపల్లి తదితర గ్రామాల్లో గురువారం శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయాలను అందంగా అలంకరించి వేదమంత్రోచ్చరణాల మధ్య ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుల్లతో కల్యాణ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ కల్యాణ వేడుకలకు గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై కల్యాణ వేడుకలను తిలకించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, యువజన సంఘాల నాయకులు, ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవెలీఘనపూర్

శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా హవేలీ ఘనపూర్ మండలం కూఛన్‌పల్లి గ్రామంలోని హనుమాన్ మందిరంలో జరిగిన సీతారాముల వారి కల్యాణానికి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి కుటుంభసమేతంగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీతో పాటు సర్పంచులు దేవా గౌడ్, మన్నె లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ మండల నాయకులు శీను నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గోపాలరావు, పార్టీ యువ నాయకులు మద్దెల భాస్కర్, సాప ప్రశాంత్,స్వామి నాయక్ తదితరులు ఉన్నారు.

















ఘనంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి జన్మదిన వేడుకలు

- ఎమ్మెల్యే మదన్ రెడ్డికి భారీ గజమాలతో సన్మానం
- ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతా రెడ్డి





నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ కేకు ఏర్పాటు చేసి ఎమ్మెల్యే మదన్ రెడ్డి చేత కట్ చేయించి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ రెడ్డిని టీఆర్ఎస్ పార్టీ నాయకులు భారీగా తయారు చేసి తీసుకువచ్చిన గజమాలను క్రేన్ సాయంతో ఎమ్మెల్యే మెడలో వేసి సన్మానం చేశారు. ఈ జన్మదిన వేడుకలకు మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతా రెడ్డి హాజరై ఎమ్మెల్యే మదన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డికి నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు టీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులు భారీగా తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్. జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు, ఆత్మ కమిటీ చైర్మన్ గౌరై వెంకట్ రెడ్డి, జెడ్పీటీసీ బబ్యా నాయక్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీధర్ గుప్తా, రమేష్ నాయక్, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కౌడిపల్లి మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్, మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, గౌతోజిగూడ సర్పంచ్ బొడ్డు వెంకటేశ్వర్లు, పర్కిబండ సర్పంచ్ పూల అర్జున్, జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి శాలువాతో సన్మానించి కేకును కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, ఆనంద్, మైసయ్య, మహేష్, బి. నర్సింలు, నరహరి, రాజు, భాస్కర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.





విద్యుత్ ఉద్యోగుల ఆర్టిజన్స్ సమస్యలు పరిష్కరించాలి

టీఎస్ యూఈఈయూ సీఐటీయూ అధ్యక్షులు మహేందర్ రెడ్డి

నవ తెలంగాణ-మెదక్ టౌన్

విద్యుత్ ఉద్యోగుల ఆర్టిజన్స్ సమస్యలు పరిష్కరించాలని టిఎస్‌యూఈఈయూ, సీఐటీయూఅధ్యక్షులు మహేందర్ రెడ్డి అన్నారు. మెదక్‌లోని కేవల్ కిషన్ భవన్‌లో గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో సుమారుగా ఆర్టిజన్స్‌లతో పాటు ఉద్యోగులు 70 వేల మంది వరకు పని చేస్తున్నారన్నారు. వీరికి పిఆర్సి 2022 అమలు చేయకుండా ఆర్టిజన్స్‌కి కన్వర్షన్ ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం చర్చల పేరుతో కాలయాపన చేస్తూ ఆర్టిజన్స్‌ల పట్ల, విద్యుత్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. 24వ తేదిన విద్యుత్ సౌధ ముట్టడి చేసినా ప్రభుత్వంలోగాని, యాజమాన్యంలో ఎటువంటి చలనం లేదని ఈ పోరాట స్ఫూర్తితో జాక్ ఆధ్వర్యంలో జరగ బోయే పోరాటంలో ప్రతి ఒక్కరు పాల్గొన్నాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వెంటనే యాజమాన్యం, ప్రభుత్వం చొరవ తీసుకుని ఈ సమస్యలు పరిష్కరించాలని కోరారు. పీఆర్‌సీ ఫిట్మెంట్ 45 శాతం ఇవ్వాలని, సింగిల్ మాస్టర్ స్కేల్ అమలు చేయాలి, ఆర్టిజన్స్‌ని రెగ్యులర్ పోస్టుకు కన్వర్షన్ చేయాలన్నారు. ఆర్టిజన్ పర్సనల్ పే బేసిక్‌లో కలిపి 45 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని కోరారు. కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి, పీస్ రేట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, కారుణ్య నియామకాలు పాత పద్ధతిలో ఇవ్వాలని కోరారు. అన్ని రకాల కార్మికులకు కోటి రూపాయలు ఇన్సూరెన్స్ చేయించాలి, అన్ లిమిటెడ్ క్రెడిట్ కార్డ్ అమలు చేయాలని, ప్రమోషన్ వెంటనే ఇవ్వాలని, పెరిగిన సర్వీసులకు సబ్ స్టేషన్ల కు అనుగుణంగా ఖాళీలను భర్తీ చేసి పని భారం తగ్గించాలన్నారు. డిసెంబర్ 2016 వరకు అన్ని అర్హతలు ఉన్న కాంట్రాక్టు, సెక్యూరిటీ జెన్ కో హాస్పిటల్ కార్మికులను ఆర్టిజన్స్ గా గుర్తించి, ఈపీఎఫ్ టూ జీపీఎఫ్ అమలు చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు నర్సింలు, గుడాల రవీంద్ర ప్రసాద్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాలి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

కాలుష్యానికి కారణమయ్యే ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా నిషేధించాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. గురువారం అంతర్జాతీయ జీరో వేస్ట్ డే సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంట్లో జరిగే శుభకార్యాలయలలో స్టీల్ వస్తువులు లేదా భూమిలో కుళ్ళు పోయే స్వభావం ఉన్న వస్తువులను వాడాలని సూచించారు. శ్రీరామనవమి ఉత్సవాలకు వచ్చిన భక్తులందరికీ ఎండిన ఆకులతో తయారుచేసిన గిన్నెలలో ప్రసాదం పెట్టి ప్లాస్టిక్ వాడొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ బోజు రమాదేవి , కోమటి స్వర్ణలత , పెరుక భాగ్య రెడ్డి , పున్న లావణ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ



సిద్దిపేట

శుక్రవారం 31 మార్చి 2023

ప్రతిఒక్కరూ శ్రీరాముడిని ఆదర్శంగా చేసుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

ప్రతి ఒక్కరూ శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకోవాలని సినీగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. మండలంలోని లద్నూర్ గ్రామంలో గురువారం నిర్వహించిన సీతారాముల కల్యాణానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. తన అమ్మమ్మ అత్తగారిల్లు అయిన లద్నూర్ గ్రామానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎస్సై నారాయణ పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి సర్పంచ్ జీడికంటి సుదర్శన్ కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ కాసర్ల కనకరాజు బీఆర్ఎస్ మండల నాయకులు పుట్ట వెంకట రమణారెడ్డి బిజెపి నాయకులు బల్ల శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు దాసరి పద్మా రెడ్డి సోగాల మనోజ్ కుమార్ ఆలయ ప్రధాన పూజారులు నవీన్ శర్మ రాజేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంపద సృష్టిస్తున్న కుర్మలు

- త్వరలో రూ.1.75 లక్షలతో రెండో విడత గొర్రెల పంపిణీ
- బీరప్ప జాతరలో పాల్గొన్న మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ -సిద్ధిపేటరూరల్

కుర్మలు తెలంగాణ సంపద సృష్టిస్తున్నారని, కుర్మల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడ్ గ్రామంలో బీరప్ప కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీరప్ప జాతరతో కుర్మ సోదర, సోదరీమణులను కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. అన్ని రంగాలలో ఇర్కోడ్ అభివృద్ధి చెందిందని, పది రోజులలో రూ.1.75 లక్షలతో రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు. మల్లన్న దేవుడి ఆశీస్సులతో సీఎం కేసీఆర్ నేతృత్వంలో మల్లన్న దేవాలయం పునర్నిర్మాణం చేస్తున్నామని తెలిపారు.



కార్యక్రమంలో సుడా చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ బాబు, ఉప సర్పంచ్ స్వామి, నాయకులు సత్యనారాయణ గౌడ్, కుర్మ సంఘ నాయకులు పాల్గొన్నారు.

త్వరలో ఇర్కోడ్ గ్రామంలో యూబీఐ శాఖ ఏర్పాటు

త్వరలో ఇర్కోడు గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ ఏర్పాటు



చేయడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. గురువారం సిద్ధిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడ్ గ్రామంలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రూ.1.15 లక్షల విలువైన స్టీల్ పాత్రలను మంత్రి హరీశ్‌రావు చేతులు మీదుగా పంపిణీ చేశారు. అన్ని అనుమతులు పొందిన తర్వాత ఇర్కోడు గ్రామంలో యు బి ఐ శాఖ ఏర్పాటు చేస్తామన్నారు. ఇర్కోడు గ్రామం ఉమెన్ ఫ్రెండ్లీ నేషనల్ అవార్డు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యజిత్తు, ఎంపిటిసి బాబు, ఉపసర్పంచ్ స్వామి, సత్యనారాయణ గౌడ్, ప్రజా ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నాన్‌స్పౌజ్ టీచర్స్ కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల నాన్ స్పౌజ్ టీచర్స్ అసోసియేషన్ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా గడీల శ్రీకాంత్, కో కన్వీనర్ గా బి. బాలకిషన్,కోశాధికారిగా బొజ్జ చంద్రకాంత్,జిల్లా బాధ్యులుగా వై.రాంగోపాల్ రెడ్డి,ఎస్.డి. అబేదాబేగంలు ఎన్నికయ్యారు.

సరస్వతీ ఆలయాన్ని సందర్శించిన నవభారత్ విద్యార్థులు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణం లోని నవభారత్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ పదో తరగతి విద్యార్థులు గురువారం వర్గల్‌లోని సరస్వతీ దేవి ఆలయాన్ని సందర్శించారు. పదో తరగతిలో విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని ప్రత్యేక పూజలు చేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ గంగరవేణి రవి తెలిపారు. అనంతరం సిద్దిపేటలోని కోమటి చెరువు ను సందర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వినీష్, ఇంచార్జ్ జయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూంపల్లి సర్పంచ్ బక్కి భాగ్యలక్ష్మి-వెంకటయ్యకు సన్మానం



నవ తెలంగాణ మిరు దొడ్డి

ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తూ... ప్రజలకు అందుబాటులో ఉంటూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తున్న సర్పంచ్ భాగ్యలక్ష్మి వెంకటయ్యను మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అభినందించారు గురువారం ఎంపీ స్వగృహంలో బొంపల్లి సర్పంచ్ భూలక్ష్మి వెంకటయ్యలను శాలువా కప్పి సన్మానించారు. ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్‌నూ సన్మానించారు. అనంతరం పలువురు బీజేపీ నాయకులు బీఆర్ఎస్ చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అక్బరుపేట-భూంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు జిడిపల్లి రవి నాయకులు రాజమౌళి పంతులు గారు అక్బరుపేట సర్పంచ్ బుచ్చయ్య నాయకులు ఎరుమని దుబ్బరాజం కృష్ణ కుమార్ వెంకటేశం రాజు తదితరులు పాల్గొన్నారు.

బేగంపేటలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణను జయప్రదం చేయండి



నవ తెలంగాణ మిరు దొడ్డి

రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు జరిగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ కోరారు. ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహం ఆవిష్కరిస్తారని తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి తో యువత ముందడుగు వేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్,ప్రశాంత్,నవిన్ రజనీకాంత్, స్వామి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్దరాజ్‌పూర్‌లో వైభవంగా సీతారాముల కల్యాణం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని వర్దరాజ్‌పూర్ గ్రామంలో గల వీరాంజనేయ ఆలయంలో సీతారాముల కళ్యాణం కనులపండువగా సాగింది. ఆలయ ధర్మకర్త గోపాలకృష్ణ అధ్వర్యంలో పట్టు వస్త్రాలు సమర్పించి కల్యాణ ఘట్టాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ లక్కాకుల నరేష్, నాయకులు అంతని నర్సింలు, బాపు రాజు, అభిలాష్, రాజు ,రంగారెడ్డి ,మాడమైన కిష్టయ్య,నరేష్, కుమారస్వామి,ప్రభాకర్, సురేష్, మోహన్, తదితరులున్నారు.



ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాల

నవతెలంగాణ కొమురవెల్లి

ప్రైవేట్‌కు దీటుగా రసూలబాద్ ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దారని జిల్లా అడిషనల్ డిసిపి (అడ్మిన్) మహేందర్ అన్నారు. మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు యనమల హరీష్ అధ్యక్షతన సర్పంచ్ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిసిపి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు మట్టిలో మాణిక్యాల్ల పుట్టుకొస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తలారి కీర్తన కిషన్, జడ్పిటిసి సిద్దప్ప, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ



రాజేందర్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ ఎర్రోళ్ల సుదర్శన్, వైస్ చైర్మన్ మెరుగు భాగ్య, ఉప సర్పంచ్ అన్నెబోయిన సురేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఆత్మీయ సమ్మేళనం కాదు వీడ్కోలు సమాశం

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరులో జరిగిన బీఆర్ఎస్ పార్టీదీ ఆత్మీయ సమ్మేళనం కాదని అబద్దాల హరీశ్‌రావుకు ఇదే వీడ్కోలు సమావేశమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఎద్దేవా చేశారు. గురువారం నంగునూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి చేసిన ఆరోపణలు అన్ని అబద్దాలేనని స్పష్టం చేశారు. కనీసం వార్డ్ సభ్యుడిగా కూడా గెలవని హరీష్‌రావును మంత్రిని చేసి కాంగ్రెస్ పార్టీ రూ.వందల కోట్లు ఇచ్చి సిద్దిపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిందన్నారు. అభివృద్ధికి ఆనాడు సహకరించిన విషయాన్ని పక్కన పెట్టి కాంగ్రెస్ పార్టీ ఏమి చేయలేదనడం, ట్రాన్స్ ఫార్మర్స్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వంలో డబ్బులు తీసుకున్నారని అనడం సిగ్గుచేటన్నారు. గత 36 సంవత్సరాల నుండి సిద్దిపేట నియోజకవర్గంలో ప్రాథినిత్యం వహిస్తున్నది మీరే కాదా లంచం ఎవరికిచ్చారో చెప్పాలని నిలదీశారు. తెలంగాణ ప్రజలకోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే లక్షల కోట్లరూపాయాలు దోచుకొని కేవలం నాలుగు కుటుంబాలే రాజా భోగాలు అనుభవిస్తూనే కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందనడం దివాళాకోరుతనమన్నారు. యూపీఏ ప్రభుత్వంలో సోనియాగాంధీ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చి వలసల నివారణ చేస్తే.. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లనే వలసలు ఆగాయని అనడం అవివేకం మన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు బలవంతంగా



ప్రాణాలు విడుస్తుంటే రైతుల చావులే లేవనడం దురదృష్ట కరమన్నారు. గత ఎన్నికలలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని ఇస్తామని చెప్పిన నిరుద్యోగుల గురించి ఒక్క మాట మాట్లాడకపోవడం దివాళాకోరుతనమన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సిద్దిపేట ప్రాంతానికి చెందిన 40 వేల మంది యువకులను, నిరుద్యోగులను గెలుపు కోసం వాడుకున్న మంత్రి హరీష్ రావు వాళ్ళ కుటుంబాల కోసం, వారి భవిష్యత్తు కోసం కనీసం ఆలోచన చేయలేదని ప్రశ్నించారు.రైతులను, నిరుద్యోగులు, ఇల్లు లేని నిరుపేదలను మోండి చేయి చూపించిన బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం తప్పదని పేర్కొన్నారు.నాడు ప్రజల కోసం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చని బీఆర్ఎస్ ప్రభుత్వం తేడాను ప్రజలు తెలుసుకున్నారని ఆ పార్టీకి ఓటమి తప్పదని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎనగందుల నితిన్ కుమార్, చెలికాని యాదగిరి యాదవ్, బాగు శ్రీకాంత్ యాదవ్, అనరాజు నాగరాజు, రాగుల కృష్ణ, దాసరి కిషన్,బొల్లు సంజీవ్,జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, గోనెపల్లి శివప్రసాద్ గౌడ్,సందబోయిన తిరుపతి, కందికట్ల రాజు, చింతల నవీన్,దేవులపల్లి లక్ష్మణ్, ఎం.డీ. ఏజాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-మద్దూరు

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మద్దూరు ఎస్సై నారాయణ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని లద్నూర్ ఎంపీయుపిఎస్ పాఠశాల వార్షికోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను ఉపాధ్యాయులు వెలిక్కి తీసి తల్లిదండ్రుల సహకారంతో వార్షికోత్సవంలో వేసిన నాటకాలు తనను ఎంతో ఆకర్షించాయని ఆయన అన్నారు విద్యార్థులు చదువుతోపాటు కల్చరల్ ప్రోగ్రాంలో పాల్గొంటే విద్యార్థులు ఉత్సాహంగా ఉంటారని ఆయన అన్నారు ఇటీవల మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట కమిషనర్ ఆదేశాల మేరకు మద్దూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీలలో పాఠశాల విద్యార్థులు పాల్గొని మంచి ప్రతిభ కనబరిచారని ఆయన గుర్తు చేశారు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన కోరారు అంతకుముందు పాసికంటి రాందాస్ లక్ష్మమ్మ మెమోరియల్ ట్రస్ట్ సొసైటీ చైర్మన్ పాసికంటి వెంకటరమణ స్కూల్ విద్యార్థుల కోసం లక్ష రూపాయల విలువ చేసే క్రీడ సామాగ్రిని అందజేశారు జొన్నల



శ్రీనివాస్ వాటర్ ఫిల్టర్ పోకల మధుకర్ 10 వేలు పోకల అంకిత 10వేలు 1991-92 ఎస్ ఎస్ సి బ్యాచ్ విద్యార్థులు 15 వేలు ఇతర దాతల సహాయ సహకారాలు అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ తెలిపారు. విద్యార్థుల ఆటపాటలు అలరించాయి. కార్యక్రమంలో ఎంఈఓ మొగుళ్ళ నరసింహారెడ్డి ,సర్పంచ్ జీడి కంటి సుదర్శన్, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య , రేబర్తి పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, ఉప సర్పంచ్ బెడద కుమారస్వామి, ఎస్ఎంసి చైర్మన్ అన్నోజు భాస్కర్, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ కాసర్ల కనకరాజు, జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయుడు ఆరే లక్ష్మీ నరసయ్య ఉపాధ్యాయులు హరిప్రసాద్, ఉపేందర్ , విష్ణుమూర్తి, తదితరులు పాల్గొన్నారు

నమ్మక ద్రోహానికి మారుపేరు బీజేపీ

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేజ్జంకి అనిల్ మాదిగ

నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

బీజేపీ నమ్మక ద్రోహానికి మారుపేరని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ అన్నారు. గురువారం మార్చి ఒకటవ తేదీన కరీంనగర్ జిల్లా నుండి ప్రారంభమైన మాదిగల సంగ్రామ యాత్ర 30వ రోజు సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామానికి చేరుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా కో కన్వీనర్ ముంద్రాతి కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జిల్లా బృందం గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు గత 28 ఏండ్లుగా మద్దతు తెలిపి, మేం అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి తొమ్మిది ఏండ్లుగా ఇచ్చిన మాటను నెరవేర్చకుండా మాదిగ జాతిని బీజేపీ దారుణంగా మోసం చేసిందని అన్నారు.ప్రతిపక్ష స్థానంలో ఉన్నప్పుడు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడి, అధికారంలోకి రాగానే మాట మార్చి బీజేపీ తన మోసపూరిత వైఖరిని చాటుకుందని అన్నారు. కనుక బీజేపీ పార్టీ నమ్మక ద్రోహానికి, నయవంచనకు మారుపేరుగా మారిందని అన్నారు. కనుక బీజేపీ పార్టీని ఇక ఎవ్వరు నమ్మొద్దని, నమ్మి మోసపోవద్దని అన్నారు. బీజేపీ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పార్లమెంట్ లో బిల్లు



పెట్టి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చేయకపోతే బీజేపీకి మాదిగలు ఒక్క ఓటు కూడా వేయద్దని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ అమలులో లేకపోవడం వల్ల విద్యా, ఉద్యోగ రంగాల్లో మాదిగ జాతికి తీవ్ర అన్యాయం జరుగుతుందని, దీనికి పూర్తి బాధ్యత బీజేపీదే అని అన్నారు. కనుక బీజేపీ మీద ఒత్తిడి పెంచడానికి ఏప్రిల్ 4 న జరగబోతున్న హైదరాబాద్ నగర ముట్టడికి మాదిగ ప్రజలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దుబ్బాక ఇంచార్జి ముక్క పల్లి రాజు మాదిగ,సిద్ధిపేట ఇంచార్జి బింగి పవన్ కళ్యాణ్,గజ్వేల్ మండల ఇంచార్జి ఉబ్బెని ఆంజనేయులు, నాయకులు పొట్ట కర్ణకార్ మరియు పాదయాత్ర బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యం

నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ ప్రభుత్వం పేదల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేస్తుందని , సిఎం సహాయ నిధి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన భూమకా కర్ణాకర్‌కు రూ 47,500ల సిఎం సహాయ నిధి చెక్కును గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్‌తో కలసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ సర్పంచ్ బీసీ సెల్ మండల అధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్, వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్ చారి,



ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు అజయ్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయి మహేష్, మొర్సు శ్రీనివాస్ రెడ్డి, పాపోల్ల రాజు, సతీష్, స్వామి బుల్లి మల్లేష్, కరుణాకర్, అనిల్, మల్లేష్, విద్యాసాగర్ రెడ్డి తదితరులున్నారు.

టీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి

నవ తెలంగాణ కొండపాక

ఏప్రిల్ 2న కొండపాక మండలంలోని దుద్దెడ గ్రామంలో, మూడవ తేదీన కుకునూరుపల్లి గ్రామంలో జరిగే బి ఆర్ ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ రెడ్డి అన్నారు. దుద్దెడ గ్రామంలోని వైష్ణవి గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామాలలో ఎంతో అభివృద్ధి చేశాడని తెలిపారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని కొన్ని రాజకీయ పార్టీలు లేనిపోని ఆరోపణలు చేస్తూ గ్రామాలలో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో లక్ష మెజారిటీతో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి ప్రత్యర్థి పార్టీలకు డిపాజిట్ దక్కకుండా చేస్తామన్నారు. రెండు మూడు తేదీలలో జరిగే ఆత్మీయ సమ్మేళనంలో అన్ని గ్రామాలు ఉన్నాయి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని



విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ వైస్ ఎంపీపీ దేవి రవీందర్ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ దుర్గయ్య సర్పంచ్ల పురం జిల్లా అధ్యక్షులు వారి పల్లి మహదేవ్గౌడ్ ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోల సద్గుణ సర్పంచులు కిరణ్ కుమార్ మహిపాల్ రమేష్ రవీందర్ బి ఆర్ ఎస్ నాయకులు కందూరి ఐలయ్య రాజు పిల్లి నాగులు కిషన్ ప్రసాద్ బాలబ్రహ్మం వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్యాణం కమనీయం

నవతెలంగాణ-మర్కుక్

శ్రీరామ నవమి సందర్భంగా మండలంలోని అంగడికిష్టాపూర్, పాములపర్తి, మర్కుక్, వర్ధరాజ్ పూర్, కాశిరెడ్డి పల్లి, దామరకుంట, మర్కుక్ తదితర గ్రామాలలో సీతారాములకల్యాణం అంత్యంత వైభవంగా గురువారం నిర్వహించారు. అంగడికిష్టాపూర్ లో జడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, ఎంపీటీసి గోలి నరేందర్, పాములపర్తిలో నాచారం ఆలయ చైర్మన్ హరిపంతులు,బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్, మర్కుక్‌లో స్థానిక సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ ,కాశిరెడ్డిపల్లిలో అప్పాల శ్రీనివాస్,వర్ధరాజ్ పూర్ లోఆలయ ధర్మకర్త గోపాలకృష్ణ, సర్పంచ్ అప్పాల ప్రవీణ్, పురోహితులు గుండబట్ల వెంకట నర్సింలు, కార్తీక్ శర్మ, ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి,మాజీ సర్పంచ్ బిల్లా శ్యాంసుందర్,రాధ కృష్ణ,నాయకులు దుద్దెడ నర్సింలు గౌడ్,యాదవరెడ్డి,బల్లి శ్రీనివాస్



గుప్త,మీసాల శ్రీనివాస్ రెడ్డి, ముద్రాతి బాల్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,మన్నె అంజనేయులు, కుమ్మరి కనకయ్య,కమ్మరి నర్సింహ్మాచారి, బాల్ రెడ్డి,రుక్మారెడ్డి, సుదర్శన్ గౌడ్, రాముగౌడ్, గడీల వెంకటేష్,తిరుపతి సాయిని మహేష్,భాస్కర్ రెడ్డి, గుండ శ్రీను, కర్ణాకర్ రెడ్డి, సత్యనారాయణ,బాపు రెడ్డి భాస్కర్, దామోదర్ రెడ్డి, శ్రీను,రాజు,సంజీవరెడ్డి తదితరులున్నారు.

యోగా, ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

నవ తెలంగాణ -గజ్వేల్

ప్రతి రోజూ యోగాసనాలు, ధ్యానం చేయడం వల్ల ప్రతి మనిషికి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ములుగు అటవీ కళాశాల పరిశోధన సంస్థ ఫిజికల్ డైరెక్టర్ డా. కొక్కొండ ప్రభు అన్నారు. అయిదు రోజులుగా బాలుర విద్యా సౌధంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్. ఎస్.ఎస్. మొదటి యూనిట్ విభాగం ఆధ్వర్యంలో గజ్వేల్ మండలం బూరుగుపల్లిలో జరుగుతున్న ప్రత్యేక శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్. వలంటీర్లకు యోగా, ధ్యానంపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో ఆసనాలు చేయించారు. అనంతరం వాలంటీర్లు బూరుగుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెల్ల వేసి రంగులు వేశారు. కార్యకమంలో బూరుగుపల్లి గ్రామ ఉప



సర్పంచ్ విజయ చంద్రం, ఎన్. ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్లు జి. విజయ భాస్కర్ రెడ్డి, డా. రమేష్ బాబు , తెలుగు అధ్యాపకులు రాజశేఖర్, ఎన్. ఎస్.ఎస్.వలంటీర్లు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

నవ తెలంగాణ - సిద్దిపేట రూరల్

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సొంత గ్రామమైన చింతమడకలోని పట్టాభి రామయ్య ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణం కన్నులపండువగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవ వేడుకలలో కెసిఆర్ పినతండ్రి బాలకిషన్ రావు, కెసిఆర్ అన్న కుమారుడు, కె ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ వంశీధర్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో వారు స్వయంగా గ్రామస్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థుల కొరిక మేరకు ఆలయానికి ఒక రథాన్ని, గ్రామానికి వెళ్లే మార్గంలో చౌరస్తా వద్ద గ్రామ ముఖ ద్వారం ఏర్పాటు చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ పాలన రామరాజ్యాన్ని తలపిస్తుందని, రాష్ట్రంలో ఎటు చూసినా పాడి పంటలతో వర్ధిల్లుతుందని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో



బీఆర్ఎస్ పార్టీ జాతీయ రాజకీయాలలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హంసకేతన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సురేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, చింతమడక ఉపసర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో వార్షికోత్సవ వేడుక

నవతెలంగాణ-అక్కన్నపేట

రామవరం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రాత్రి వార్షికోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయులు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అక్కన్నపేట ఎస్ఐ వివేక్, ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్, సర్పంచ్ వనపర్తి స్వప్న, ఉప సర్పంచ్ శేరి కనకయ్య, విద్యాకమిటి చైర్మన్‌లు శ్రీనివాస్, కనకయ్య, వార్డు సభ్యులు రాజన్న, భాస్కర్, గాలవ్వ, కనకయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, సింగిల్ విండో డైరెక్టర్ ప్రభాకర్, సాధు ప్రతాప్ రెడ్డి, మధు సుధన్ రెడ్డి, అంజయ్య, వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు, విద్యార్థిని, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



వడ్డీ లేని రుణ పత్రాల పంపిణీ

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం నాగరాజు పల్లి గ్రామంలో గురువారం 14 డ్వాక్రా గ్రూపులకు 2.76 లక్షల వడ్డీ లేని రుణాల పత్రాలను మహిళలకు అందించారు. సీఎం కేసీఆర్ ,మంత్రి హరీష్ రావు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాకాల కల్పన బాబు, సీఏ స్వరూప,వసంత, భారతవ్వ, స్వప్న, రాజమణి, లలిత, సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్, ఉప సర్పంచ్‌కు ఎంపీ సన్మానం



నవతెలంగాణ-దుబ్బాక : దుబ్బాక నియోజకవర్గంలో భూంపల్లి "ఉత్తమ గ్రామపంచాయతీ"గా అవార్డు గెలుచుకోవడం హర్షనీయమని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ నివాసంలో భూంపల్లి సర్పంచ్ బక్కి భాగ్యలక్ష్మి వెంకటయ్య, ఉపసర్పంచ్ వడ్ల ప్రభాకర్‌లను ఎంపీ ప్రభాకర్ రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. బిఆర్ఎస్ అక్బర్‌పేట భూంపల్లి మండలాధ్యక్షుడు జీడిపల్లి రవి, సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి, చింతల కృష్ణ, బండి మురళి గౌడ్, ముక్కపల్లి శ్రీనివాస్, పండు, పలువురున్నారు.

అవాలతో 8 అడుగుల శ్రీరాముని భారీ చిత్రం

భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు

నవ తెలంగాణ-గజ్వేల్



శ్రీరామనవమి సందర్భంగా అందాల శ్రీరాముని చిత్రాన్ని 8 అడుగుల భారీ పొడవుతో అత్యద్భుతంగా చిత్రాన్ని అవాలతో వినూతనంగా చిత్రీకరించారు. రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి రామభక్తిని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3 రోజుల పాటు భక్తితో చిత్రాన్ని చిత్రించానన్నాడు. రామనామమే శాశ్వతమని ప్రతి ఒక్కరూ రామకోటి వ్రాయాలని కోరారు. భక్తులందరికీ కూడా ఉచితంగా రామకోటి పుస్తకాలను తీసుకొని వ్రాయాలని కోరారు. రామ నామమే శాశ్వతమన్నారు. 2 రోజుల పాటు భక్తుల సందర్శనార్థం సత్యసాయిబాబా మందిరంలో ఉంచనున్నట్లు తెలిపారు.

అనంతసాగర్ యువకుడు నరేష్ అదృశ్యం

నవతెలంగాణ-చేగుంట



వ్యక్తి అదృశ్యమైన సంఘటన చేగుంట మండల పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ ప్రకాష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం చేగుంట మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన చిక్కుడు నరేష్ (25) తండ్రి ఆంజనేయులుతో తరచూ గొడవపడేవాడు. ఇటీవల కాలంలో గొడవపడగా గ్రామ పెద్దలు సర్ది చెప్పి గొడవ సద్దుమణిగేలా చేశారు. ఇదిలాఉంటే ఈ నెల 26వ తేదీన నరేష్ భార్య సింధుజ తల్లిగారింటికి వెళ్లగా, తండ్రితో మరోసారి గొడవపడిన నరేష్ ఈ నెల 28వ తేదీ నుంచి కనబడకుండా పోయాడు. విషయం తెలిసిన భార్య సింధుజ బంధువులతో, పరిసర ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఆచూకీ తెలియలేదు. నరేష్ ఫోన్ సైతం స్విచ్ఛాఫ్ ఉంది. దీంతో గురువారం భార్య సింధూజ చేగుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని అయా గ్రామాల్లోని ప్రజలు శ్రీరామ నవమి వేడుకలను గురవారం వైభవంగా నిర్వహించారు. అయా గ్రామాల్లో అర్చకులు వేదామంత్రాలతో సీతారాముల కల్యాణం నిర్వహించగా ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. అయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

శ్రీరామనవమి పురస్కరించుకుని గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. నంగునూరు, అక్కెనపల్లి, కొండంరాజ్ పల్లి, పాలమాకుల, రాజగోపాల్ పేట తదితర గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కనులారా తిలకించారు. ఆయా దేవాలయాల్లో నిర్వహించిన కళ్యాణానికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకుని వెళ్ళారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు ,పులి హోరాలను స్వీకరించారు. పురోహితులు, ఆలయ కమిటీ చైర్మన్‌లు, పాలకవర్గం, సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- సిద్దిపేట

పట్టణంలోని హౌసింగ్ బోర్డ్‌లోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో, భారత్ నగర్ లోని లింగేశ్వర ఆలయంలో, రాములవారి గుడిలో సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య స్వామి వారి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి సీతారామచంద్రస్వామి దర్శించుకున్నారు. దేవాలయాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి , రీజియన్ చైర్మన్ పుల్లూరు శివకుమార్, వాసవి క్లబ్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, తొడుపునూరి కృష్ణవేణి, అరవపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి,



కోశాధికారులు బూరుగు వేణుగోపాల్, తిమ్మిశెట్టి విజయలక్ష్మి, పీఆర్వో అయిత శంకర్, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు స్వప్న, శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆర్యవైశ్య సంఘం సభ్యులు, శ్రీ కన్యకా పరమేశ్వరి ఫ్యామిలీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మిరుదొడ్డి

శ్రీరామ నవమిని పురస్కరించుకొని మిరుదొడ్డి, అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో లింగుపల్లి, మిరుదొడ్డి భూంపల్లి, చెప్యాలా, రుద్రారంతో పాటు పలు గ్రామాల్లో శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని ఆలయాల్లో రాములోరి కల్యాణ మహోత్సవంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీ సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, కల్యాణాన్ని ఆధ్యాంతం తిలకించారు. వేదమంత్రాల సాక్షిగా సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించడంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కల్యాణం అనంతరం భక్తులు స్వామివారికి ఓడిబియ్యాన్ని సమర్పించారు. అనంతరం హనుమాన్ దేవాలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల వ్యాప్తంగా సీతారాముల కళ్యాణాన్ని మండల కేంద్రమైన దౌల్తాబాద్ ఇందుప్రియల్, ఉప్పరపల్లి, దొమ్మాట, గువ్వలేగి, తిరుమలాపూర్, గొడుగుపల్లి, హనుమాన్ దేవాలయాల వద్ద స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. దౌల్తాబాద్‌లో ఎమ్మెల్యే రఘునందన్ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందుప్రియల్‌లో సుభాష్ రెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించి కల్యాణ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు, ఎస్సై చంద్రశేఖర్ దంపతులతోపాటు ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.











నవ తెలంగాణ-కొండపాక

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల కల్యాణం మండలంలోని కొండపాక ,కుకునూరు పల్లి ,దుద్దెడ, సిరిసినగండ్ల, ఆరెపల్లి గ్రామాల్లో కన్నుల పండవగా నిర్వహించారు. లకుడారం గ్రామంలో జరిగిన సీతారాముల కల్యాణానికి స్థానిక సర్పంచ్ కందూరి కనకవ్వ ఐలయ్య బంగారు పుస్తె మట్టెలు బహుకరించారు కొండపాకలో జరిగిన సీతారాముల కళ్యాణంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ చైర్మన్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

హత్య కేసును ఛేదించిన గజ్వేల్ పోలీసులు

- హత్యా నేరంలో నిందితులను అరెస్ట్ చేసిన పోలీస్
- పాత కక్షలే మృతికి కారణం
- ఏసీపీ మడత రమేష్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

చట్టం తన పనిని తాను చేసుకుంటూ పోతుందని తప్పు చేసిన వారు తప్పించుకునే ఛాన్సే లేదని గజ్వేల్ ఏసీపీ మడత రమేష్ అన్నారు. గత వారం రోజుల క్రితం జరిగిన హత్య కేసును గజ్వేల్ పోలీసులు ఛేదించారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. గజ్వేల్ మండలం జలిగామాలో వారం రోజుల క్రితం మధ్య రాత్రి కామల్ల చిన్న సతయ్య (45)ను భూతగాదాలో కొట్టి చంపినారని పోలీసులకు సమాచారం అందిందని ఏసీపీ మడత రమేశ్ తెలిపారు. సీఐ వీరప్రసాద్, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారని తెలిపారు. మృతుని కొడుకు కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానితులైన కామల్ల పెద్ద సతయ్య, కామల్ల నాగులుపై హత్యానేరం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా బుధవారం కామల్ల పెద్ద సతయ్యను అదుపులోకి తీసుకుని విచారించగా, అతను చేసిన నేరాన్ని అంగీకరించారని తెలిపారు. కామల్ల పెద్ద సతయ్యకు మృతునికి మధ్య గత 7 ఏండ్ల నుంచి భూతగాదాలు జరుగుతున్నాయని సమాచారం ఉందన్నారు. పలు సార్లు పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించినగాని వారి మధ్య అలాగే గొడవ జరరగగా, నేరస్తుడు చిన్న సత్తయ్యపై పగను పెంచుకున్నాడు. ఇదిలాఉండగా అందజ 2 నెలల క్రితం కామల్ల నాగులు సొంత తమ్ముడు కామల్ల కృష్ణ అనుమానాస్పదంగా గ్రామంలో చనిపోయారన్నారు. కొంతమంది కుర్మ కులస్తులపై అనుమానం ఉందని నాగులు పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టారన్నారు. కులస్తులు నాగులును, పెద్ద సతయ్య ను, చిన్న సత్తయ్యను కులంలోకి రానివ్వలేదు. తర్వాత చిన్న సత్తయ్య కులంలో కలవడంతో చిన్న సత్తయ్యపై పగ పెంచుకుని గొడవ పెట్టుకోవడం జరిగిందన్నారు. నేరస్తుడు కామల్ల పెద్ద సతయ్యతో మాటి మాటికి భూవిషయంలో గొడవ పడుతున్నందున అతన్ని ఎలాగైనా చంపాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయాన్ని తన బంధువు కుంట దుర్గ ప్రసాద్‌కు తెలపడంతో అతను డబ్బు ఇస్తే చంపుతానని తెలిపారు. నేరస్తుడు కామల్ల పెద్ద సతయ్య అందుకు ఒప్పుకుని ఎంత డబ్బులు అయినా పెట్టుకుంటానని చెప్పాడు. దీంతో ప్రసాద్ హత్యా చేయదానికి ఒప్పుకున్నాడన్నారు. చిన్న సత్తయ్యను హత్యా చేయుటకు కామల్ల నాగులు, బీరయ్య, శేరిపల్లి గ్రామానికి చెందిన గట్ల ఐలయ్య, నేరస్తుడు కామల్ల పెద్ద సతయ్య, తన సొంత బామ్మర్ది తుప్పతి రమేష్ ఇందుప్రియాల్ పథకం వేశారు. ప్రసాద్ మిత్రుడు బాలకిషన్ రుద్రారం గ్రామంలో ఇందుప్రియాల్‌లో ఒకసారి గజ్వేల్‌లో సంతోషి మాత గుడి సమీపంలో ఒకసారి సమావేశమయ్యారు. ప్రసాద్ హత్య చేసేందుకు రూ.9 లక్షలు అవుతాయని నేరస్తుడు కామల్ల పెద్ద సతయ్యతో చెప్పి, రూ. 5 వేలు అడ్వాన్సుగా తీసుకున్నాడు. వారు పన్నిన పథకం ప్రకారం ఈ నెల 23న బాలకిషన్ అతని మిత్రుడు నిరంజన్ దాస్‌ను గజ్వేల్‌కు పిలిపించుకున్నారు. నేరస్తుడు సతయ్య, ప్రసాద్, బాలకిషన్‌లు సాయత్రం కలుసుకుని మద్యం సేవించి అందరు జలిగామ గ్రామ శివారుకు వెళ్లారు. నేరస్తుడు కామల్ల పెద్ద సతయ్య, బాలకిషన్, నిరంజన్‌లకు ఇనుప రాడ్లు ఇచ్చాడు. ప్రసాద్ తనతో కమ్మ కత్తిని తెచుకున్నాడు. చిన్న సత్తయ్య తన ఇంటి ముందు పడుకుని ఉండగా రాత్రి 11.30 ప్రాంతంలో ప్రసాద్, బాలకిషన్, నిరంజన్ లు చిన్న సత్తయ్యపై అతి కిరాతకంగా కొట్టి చంపి



పారిపోయారు. నేరస్తులను పట్టుకుని విచారించగా వారు చేసిన హత్యా నేరాన్ని అంగీకరించారు. కేసు దర్యాప్తులో భాగంగా హుటాహుటిన ఏసిపి రమేష్, సిఐ వీరప్రసాద్ , ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో క్రైమ్ టీం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టి ఈ కేసును త్వరితగతిన ఛేదించారు. ఈ కేసులో క్రైమ్ టీం చిందం సుభాష్, దుంపలపల్లి యాదగిరి, రామొల్ల వెంకటేష్, సిల్వేరి రవి ఒక బృందంగా ఏర్పడి కేసును త్వరగా ఛేదించేందుకు కృషి చేశారన్నారు. ఇందులో ఏడుగురు అరెస్టయ్యారని, కుంట దుర్గ ప్రసాద్ పరారీలో ఉన్నాడని పేర్కొన్నారు. అతన్ని త్వరలోనే అరెస్టు చేస్తామని ఏసీపీ మడత రమేష్ తెలిపారు. మిస్టరీని చాకచక్యంగా ఛేదించిన ఈ బృందాన్ని సీపీ కమిషనర్ శ్వేత, గజ్వేల్ ఏసీపీ రమేష్‌లు అభినందించారు.